
# మొసలి




శంకర్

బొమ్మలు వేసింది అతాను రాయ్


కథ ప్రచుచరించిన 300m థింక్ బుక్ నుంచి

అందరూ నన్ను
రాజా అంటారు.
మా అమ్మ,
తాతయ్యతో కలిసి
కేరళలోని చిన్న
గ్రామంలో
ఉంటాను.


ఒక రోజు మా
ఇంటి దగ్గర
చెరువులో పెద్ద
మొసలిని
చూశాను.



అక్కడ మొసలి ఉన్నా నేను పట్టించుకోలేదు.
**కానీ, అది మా చేపల్ని తినేయడం నాకు నచ్చలేదు.**




**ఒక చెట్టు వెనుక నిలబడి దాని మీదకి రాళ్లు విసిరాను. ఆ మొసలి నీళ్లలోకి జారిపోయి మాయమైపోయింది.**



నేను తాడు ఉపయోగిస్తే?
పశువుల కొట్టంలో మా
ఆవుల్ని గట్టిగా ఉండే,
పొడవైన తాళ్లతో
కడతారు.
కానీ తాతయ్య
నన్ను ఆ తాడు
తీసుకోనివ్వరు!
ఆయన వెళ్లిపోయే
వరకు ఆగాను.


ఆ తర్వాత తాడు తీసుకుని చెరువు దగ్గరకు వెళ్లాను. తాడుకి ఒక చివర ఉచ్చులా తయారు చేశాను. రెండో చివర పెద్ద చెట్టుకు కట్టాను.

మరుసటి రోజు ఉదయం, చెరువు దగ్గరకు పరిగెత్తుకుంటూ వెళ్లాను, ఆ పెద్ద మొసలి... దొరికింది! అది నన్ను చూసి అకస్మాత్తుగా నోరు తెరిచి నా వైపు దూకింది. పెద్దగా అరిచింది.



ఈ వార్త ఊరంతా తెలిసిపోయింది.
చాలా మంది వచ్చారు. మా టీచర్,
క్లాస్ పిల్లలందర్నీ తీసుకొచ్చారు.

నేను ఒక హీరో లా ఫీలయ్యాను!
ఆ గుంపులో కొంత మంది
మొసల్ని కొట్టాలనుకున్నారు.
అది నా మొసలి, దానిని స్వేచ్ఛగా
వదిలేస్తాను అని వాళ్లకు చెప్పాను.





కానీ వాళ్లు దానిని
చంపేయాల్సిందే
అన్నారు. నేను ఒంటరిగా,
నిస్సహాయంగా
ఉండిపోయాను.

తర్వాత, తాతయ్య వచ్చారు!
నా మొసల్ని కాపాడగలిగేది
ఆయన ఒక్కరే.

ఆయన పెద్ద స్వరంతో, ఎవ్వరూ
మొసల్ని కొట్టకూడదని
చెప్పారు. నావైపు తిరిగి "రాజా,
దానిని స్వేచ్ఛగా వదిలేద్దాం."
అన్నారు.

గుడి దగ్గర పెద్ద చెరువులో
చాలా మొసళ్లు
ఉంటాయి. అక్కడికి
తీసుకెళ్లి వదిలేయాలని
నిర్ణయించాం.





మొసలిని, ఒక పెద్ద నిచ్చెన మీద ఆ చెరువు దగ్గరకు తీసుకెళ్లాం. మొసలిని నీళ్లకు దగ్గరగా ఉంచాం.

మొసలి మీద నిచ్చెన పెట్టి, 8 మంది అది కదలకుండా రెండువైపులా కిందికి నొక్కి పట్టుకున్నారు.

మొసలికి కట్టిన తాళ్లు తెంచేశాను. ఆ తర్వాత నిచ్చెన పైకి లేపేశారు, మొసలి నీళ్లలోకి దూకేసింది!

కొద్ది రోజుల తర్వాత ఆ మొసలి తిరిగి, నేను మొదట చూసిన చెరువు దగ్గరే కనిపించింది... వెచ్చదనం కోసం ఎండలో పడుకుంది!

శంకర్ – కె. శంకర్ పిళ్లై – కేరళలో పుట్టారు. చిన్న పిల్లల పుస్తకాల రచయిత, చిత్రకారుడు. ఆయన ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ బుక్ ట్రస్టు, శంకర్ ఇంటర్నేషనల్ డోల్స్ మ్యూజియం చాలా ప్రసిద్ధి చెందాయి. 1976లో ఆయన పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్నారు.

అతాను రాయ్ కొన్ని వందల చిన్నపిల్లల పుస్తకాలకు బొమ్మలు గీశారు. రాయ్ ఒకప్పుడు ఇండియా టుడే కి పొలిటికల్ కార్టునిస్టుగా పనిచేశారు. పుస్తకాల్లో బొమ్మలు వేసినందుకు చాయిస్ అవార్డు, ఐబిబివై సర్టిఫికెట్ ఆఫ్ ఆనర్ ఇలస్ట్రేషన్ అందుకున్నారు.

## KATHA

కథ అనేది లాభాపేక్ష లేని అంతర్జాయ సంస్థ(www.katha.org). ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్నీ నేర్పించడానికి 1988 నుంచి నిరంతరంగా పనిచేస్తోంది. మా 30 ఏళ్ల అనుభవంలో పేదరికంలో ఉన్న పిల్లలకు విద్యను అందించాం వారి కోసం పుస్తకాల్ని ప్రచురించాం.

"భారత కీర్తి కిరీటంలో ఒక విద్యారత్నం."
**నయోకీ షినోహర్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎంఎఫ్**

"ప్రపంచవ్యాప్తంగా కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు చేపట్టాలనుకునే వాళ్లకు కథ ఒక ప్రామాణికమైన ఉదాహరణ."
**చార్లెస్ లాండ్రీ, ది ఆర్ట్ ఆఫ్ సిటీ మేకింగ్**

" పిల్లల విషయంలో నిజంగానే మంచి దృక్పథంతో కథ పనిచేస్తోంది. అందకే అది... పిల్లల కోసం అందమైన బొమ్మల పుస్తకాలు తయారు చేస్తోంది."
**– టైమ్ ఔట్**

పిల్లలే సమాజంలో మార్పు తీసుకొస్తారు, అది స్థిరమైంది, నిజమైంది, పిల్లలు తమ పుస్తకాల్లో ఉన్నది ఉన్నట్టు చేస్తారు అన్న ఆలోచనే కథ పనిచేసే తీరును నడిపిస్తోంది"
**– పేపర్ టైగర్స్**

ఈ ఎడిషన్ మొదటిసారిగా 2021లో ప్రచురించారు.
కాపీరైట్ © కథ, 1994, 2021
టెక్స్ట్ కాపీరైట్ © శంకర్
చిత్రాల కాపీరైట్ © కథ
ఎ3, సర్వోదయ ఎన్ క్లేవ్, శ్రీ అరబిందో మార్గ్,
న్యూ ఢిల్లీ 110017
ఫోన్: 91-11 4141 6600 . 4141 6610
ఈమెయిల్: editors@katha.org, వెబ్ సైట్: www.katha.org
ISBN 978-93-82454-65-6

మా లక్ష్యం: ప్రతి చిన్నారి బాగా చదువుకోవాలి, అది సరదగా సాగాలి! లాభాపేక్ష లేని సంస్థగా 1988లో కథ ప్రారంభమైంది. ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్ని నేర్పించడానికి నిరంతరంగా పనిచేస్తోంది. పుస్తకాలు చదివేటప్పుడు చిన్నారులు, పెద్దవాళ్లు పొందే ఆనందాన్ని మరింత పెంచేందుకే అంకితమైంది. పేదరికంలో ఉన్న 1,00,000పైగా చిన్నారులతో కలసి పనిచేస్తోంది. నాణ్యమైన పుస్తకాల ఇస్తూ, మధ్యమధ్యలో సూచనలు చేస్తూ వాళ్లు చదవే స్థాయి మంచి ప్రమాణాలు అందుకునేలా చేస్తున్నారు.

సర్వ హక్కులు మావే. ప్రచురణకర్తల రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలో ఏ భాగాన్ని తిరిగి ప్రచురించకూడదు లేదా ఏ రూపంలోనైనా ఉపయోగంచకూడదు.

ఈ పుస్తకాల అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 10 శాతం పేద పిల్లల చదువు కోసం కేటాయించి, వాళ్ల జీవితాలను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం.




ఐ లవ్ రీడింగ్ లైబ్రెరీ ఒక అరుదైన పుస్తకాల సమూహం. కొత్తవాళ్లు కూడా సరళంగా చదువుకునేలా ఉంటాయి. పిల్లలు అర్థంచేసుకునే స్థాయిలకి తగినట్టుగా నాణ్యమైన కథలు, పద్యాలు, ఆకర్షియమైన డిజైన్లు తో వీటిని రూపొందిస్తున్నారు . ఇది భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ సాహిత్యం, చిత్రకళానైపుణ్యాల సంగమం. గీతధర్మరాజన్ రూపొందిన కథల ద్వారా బోధించే పద్ధతి ఈ పుస్తకాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది అరుదైన బోధనా పద్ధతి, ఇందులో అప్పుడే చదవడం ప్రారంభించిన చిన్నారులు దానిని అస్వాధించడంతో పాటు, వాళ్లను పెద్ద ఆలోచనలతో కూడిన ఆసక్తికరమైన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. ఆఅచఆసా!
(ఆలోచించు, అడుగు, చర్చించు, ఆచరించు, సాధించు)

కథాస్ హోలిస్టిక్ ఎర్లీ లెర్నింగ్ (KHEL!)
ల్యాబ్ లో ప్రభుత్వ, లాభాపేక్ష లేని ప్రైవేట్ స్కూల్ టీచర్ల కోసం వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నారు. ఇవి ఎఫ్ టూ ఎఫ్(ఫేస్ టూ ఫేస్) వర్క్ షాప్ లు. ఆన్ లైన్ లో సెషన్లు పూర్తి చేసిన టీచర్లు, స్కూల్ అడ్మినిస్ట్రేటర్లు, వాలంటీర్లకు "రీడింగ్ టీచర్స్ సర్టిఫికెట్" ఇస్తారు.
మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 300m@katha.org


# ఇవన్నీ ఐఎల్ఆర్ పుస్తకాలు

సరదాగా, అర్థవంతంగా చదవడం





































బ్లూ పెన్సిల్ తో




**FOR OUR BOOKS**

**www.books.katha.org**

"[కథ]... భారతదేశ ప్రచురణ రంగలో ఒక ప్రత్యేకమైన, అరుదైన అడుగు."

-ది ఐకానిక్ ఎకనమిక్ టైమ్స్

బాలల కోసం
కథ పుస్తకం
ISBN 978-93-88284-81-3
9 789388 284813
www.katha.org
` XXX